


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 582 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర 11 మంగళవారం నవంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం

## రాష్ట్రంలో లక్ష కోట్ల పెట్టుబడులకు

# గ్రీన్‌సిగ్నల్..!

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు, సహచర మంత్రులు ప్రశంసలు కురిపించారు. పవన్ పనితీరు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని అభినందించారు. సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలో జరిగిన క్యాబినెట్ భేటీలో ఈ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం డిపోను సందర్శించిన వివరాలను పవన్ కల్యాణ్ నేటి మంత్రివర్గ సమావేశంలో పంచుకున్నారు. వైసీపీ నేత పెద్దిరెడ్డి ఆక్రమణలపై ఆధారాలతో వీడియోలు తీయించానని తెలిపారు. సందర్భంగా ఆయన చొరవను, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న తీరును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. పట్టుబడిన ఎర్రచందనం దుంగలతో ఏవైనా పరికరాలు చేద్దామని చంద్రబాబు ప్రతిపాదించారు.

2



## జోగి రమేశ్‌కు బిగుస్తున్న ఉచ్చు

-నకిలీ మద్యం కేసులో ఇప్పటికే జైల్లో ఉన్న జోగి రమేశ్
-ఆయనపై మరిన్ని కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్న సీఐడీ
-అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో అవకతవకలపై ఆరోపణలు
-పెడన భూముల వ్యవహారంలోనూ అందిన ఫిర్యాదులు
-ఇప్పటికే బెయిల్ కోసం ప్రయత్నిస్తున్న జోగి రమేశ్



2

నకిలీ మద్యం కేసులో అరెస్టయి జైల్లో ఉన్న మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్‌కు న్యాయపరమైన చిక్కులు మరింత పెరిగేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయనపై మరిన్ని కేసులు నమోదు చేసేందుకు సీఐడీ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. సంచలనం సృష్టించిన అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో జరిగిన అవకతవకలతో జోగి రమేశ్‌కు సంబంధం ఉన్నట్లు సీఐడీ గుర్తించినట్లు తెలుస్తోంది




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్‌కు

# సర్వం సిద్ధం

-పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్
-డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ చేస్తామన్న కర్ణన్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం ప్రారంభం కానున్న పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఈసీ అధికారులు సిబ్బందికి ఈవీఎంలను, పోలింగ్ స్టేషన్లను కేటాయించారు. ఎన్నికల సిబ్బంది సాయంత్రం లోగా పోలింగ్ స్టేషన్లకు



చేరుకుంటారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈసారి డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ ఉంటుందని కర్ణన్ తెలిపారు. ప్రతి అభ్యర్థికి ఒక్కో పోలింగ్ ఏజెంట్ పాస్‌ను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆసక్తిగా ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఓటర్లు ఎవరికి పట్టం కడతారో ఈ నెల 14న తేలనుంది.



సింహగర్జన
www.simhagarjana.com


# యం.ఎస్.ఆర్ గురుకులం నుంచి లిస్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి తొలగింపు : కారణాలు వెల్లడి”

## - ఆధ్యాత్మిక వస్త్రధారిలో అహంకారం- సన్యాసధర్మానికి మచ్చ”- “భగవద్గీత బోధించినవారు గీతాసారం మరిచారు”

## - “వినయమును వదిలి అహంకారములో మునిగిన స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి”

## - “సన్యాస వ్రతానికి అవమానం చేసిన స్వామి ప్రవర్తనపై ఎం.ఎస్.ఆర్. ట్రస్టు స్పందన”

## - “స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి పై ఎం.ఎస్.ఆర్. ట్రస్టు స్పష్టీకరణ”



Forwarded

Dear All,

🙏 Jai Sree Ram! 🙏

I regret to inform you all that while our M.S. Rama Rao Trust has always extended help and support to many individuals in several ways — who continue to remember our service with gratitude even today — I never felt the need to publicize or justify our work. Many of you in this group have known me for years and are fully aware of our continuous efforts toward social and spiritual welfare.

When Swamiji was first introduced to me by Sri Raghunandan Garu, during his discourse on the Bhagavad Gita, I had invited him to conduct Bhagavad Gita classes through our MSR Gurukul. It was, in fact, his very first online teaching platform, offered as a voluntary service by our Trust. At my request, several of our members supported him every month with their humble Gurudakshina contributions.

Many others have also shared their concerns about his behaviour in the past, but I chose to overlook them, believing everyone has their own weaknesses. Having personally interacted with several revered saints — including HH Chinna Jeeyar Swamiji,
HH Ganapathi Sachidananda Swamiji,
HH Narayani Amma, and many others — I have always believed that true spirituality is rooted in humility, gratitude, and service.

While I continue to respect every spiritual path, I cannot support or encourage anyone who fails to live by the very values they preach. Therefore, I have decided to remove him from our group.

Anyone who still wishes to learn from him may do so personally
I have no objection
but MSR Gurukul stands for genuine seekers and teachers who serve selflessly, not for those driven by ego, material motives, or thankless attitudes. Travelling or associating with such individuals is, frankly, a risk to our Trust's reputation.

From our side, the Trust also extended several forms of support — arranging his stay at Kailash Bhavan in Varanasi, providing travel assistance such as pickup and drop, and arranging his rail and air tickets for journeys to Rajahmundry, Prayagraj Kumbh Mela, and even for the Kailash Manasarovar Yatra. All of this was done purely out of goodwill and respect.

However, I was deeply disappointed by his recent behaviour, particularly regarding the camera issue, where his conduct was not befitting of a spiritual teacher. Over time, I also observed a pattern of mean-minded and untruthful behaviour, which led me to distance myself.

Even after receiving continuous support from our Trust and its members, it is unfortunate that Swamiji Stithapragyananda Saraswati has now chosen to speak disrespectfully and falsely, claiming that he received little help from the MSR Gurukul for his teachings and even criticising our MSR Gurukul Seva. This is indeed disheartening, especially when we have always acted with sincerity and goodwill.

I also request his followers that no one forward or share any of his messages in this group. If any such messages are circulated, the matter will be taken seriously. Those who wish to follow him are free to do so independently — you are welcome to exit the group if you prefer. I have no objection, but I cannot allow unnecessary blame or disruption within this sacred platform.

Let us continue our noble journey with faith, unity, and sincerity.

🙏 Jai Sree Ram! 🙏

With Regards,
Dr. Srinivas Swamiji
Chairman
Sri Sunderdas M.S. Rama Rao Memorial Trust, Hyderabad
10:23

నేటి హైదరాబాద్ న్యూస్ : శ్రీ సుందర్దాస్ ఎం.ఎస్. రామారావు మెమోరియల్ ట్రస్టు చైర్మన్ డా. శ్రీనివాస్ స్వామిజీ ఇటీవల ఎం.ఎస్.ఆర్. గురుకులం వాట్సాప్ గ్రూప్ లో ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. ఆయన తన సందేశంలో తెలిపారు ౹ శ్రీ ఎం.ఎస్. రామారావు ట్రస్టు అనేక సంవత్సరాలుగా సామాజిక, ఆధ్యాత్మిక రంగాలలో విస్తృత సేవలు అందిస్తూ వస్తోందని, ఆ సేవలలో భాగంగా యం ఎస్ ఆర్ గురుకులం ద్వారా భగవద్గీత తరగతులు ప్రారంభించబడ్డాయని అన్నారు. ఆ తరగతులను స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి గారు బోధించారని, అది ఆయనకు మొదటి ఆన్‌లైన్ బోధనా వేదికగా ట్రస్టు ద్వారా స్వచ్ఛంద సేవగా ప్రారంభమైందని వివరించారు. ట్రస్టు ఆయనకు అనేక విధాలుగా సహాయం చేసిందని, వాటిలో కొన్ని వారణాసిలోని కైలాశ్ భవన్‌లో నివాసం ఏర్పాటు చేయడం, ప్రయాణ సౌకర్యం కల్పించడం, రాజమండ్రి, ప్రయాగ్‌కుంభమేళా, అలాగే కైలాశ్%-%మనసరోవర్ యాత్ర కోసం రైల్వే మరియు విమాన టిక్కెట్లు ఏర్పాటు చేయడం వంటి సేవలు నిజమైన ఆత్మీయతతో నిర్వహించబడ్డాయని తెలిపారు. అయితే ఇటీవల జరిగిన కెమెరా సంఘటన మరియు స్వామిజీ ప్రవర్తన “ఒక ఆధ్యాత్మిక గురువుగా ఒక సన్యాసిగా తగిన విధంగా లేదని” ఆయన పేర్కొన్నారు. కాలక్రమంలో స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి గారిలో అహంకారపూరితమైన, అసత్యపూర్వకమైన వైఖరి స్పష్టమవడంతో, “దూరంగా ఉండటమే సముచితం అని నిర్ణయించుకున్నాను” అని ఆయన వెల్లడించారు. ట్రస్టు మరియు గురుకులం నిరంతర సహకారం అందించినప్పటికీ, స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి “యం ఎస్ ఆర్ గురుకులం తనకు సహాయం చేయలేదని, అసత్య వ్యాఖ్యలు చేయడం బాధాకరం” అని డా. శ్రీనివాస్ స్వామిజీ వ్యాఖ్యానించారు. “మన సేవ ఎప్పుడూ నిజాయితీ, నిస్వార్థతతోనే సాగింది, ఇలాంటి వ్యాఖ్యలు మనసును బాధిస్తాయి” అని అన్నారు. ఆయన ఇంకా తెలిపారు ౹ “నిజమైన ఆధ్యాత్మికత అంటే వినయం, కృతజ్ఞత, సేవాభావం. తాను బోధించే విలువలనే ఆచరించని వారిని ప్రోత్సహించలేను.” ఈ నేపథ్యంలో, స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి గారిని యం ఎస్ ఆర్ గురుకులం వాట్సాప్ గ్రూప్ నుండి యం ఎస్ ఆర్ గురుకులం యాక్టివిటీస్ టీచింగ్ నుండి తొలగించినట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు. ఆయన అనుచరులు ఇకపై గ్రూప్‌లో ఆయన వీడియోలు, సందేశాలు, పోస్టులు పంచుకోవరాదని స్పష్టంగా హెచ్చరించారు. ఎవరికైనా ఆయన వద్ద నుండి నేర్చుకోవాలనిపిస్తే, అది వ్యక్తిగతంగా చేసుకోవచ్చని అన్నారు. “యం ఎస్ ఆర్ గురుకులం నిజమైన సాధకులు, సేవాభావంతో నడిచే గురువుల కోసం మాత్రమే ఉంది. అహంకారం, భౌతిక ప్రయోజనం లేదా కృతఘ్నతతో నడవనివారిని మనం ప్రోత్సహించము” అని ఆయన గట్టిగా పేర్కొన్నారు. ప్రకటన చివరలో ఆయన అన్నారు. “మనమంతా విశ్వాసం, ఐక్యత, నిజాయితీతో ఈ శ్రేయోమార్గాన్ని కొనసాగిద్దాం.”

**జయ శ్రీరామ్!**
**డా. శ్రీనివాస్ స్వామిజీ**
**చైర్మన్,**
**శ్రీ సుందర్దాస్ ఎం.ఎస్. రామారావు మెమోరియల్ ట్రస్టు, హైదరాబాద్**
**(ఈ సమాచారం అఫిషియల్ యం ఎస్ ఆర్ వాట్సాప్ గ్రూప్ డా స్వామీజీ వారి ద్వారా విడుదల ఐన ప్రకటన)**

# పునరావాస కేంద్రాల్లో పేర్లు నమోదు అయిన అర్హులు అందరికీ నష్టపరిహారం అందించాలి..

**- సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మనిలాల్**

రేపల్లె 10 11 25

..పేదల నివాసం ఉంటున్న ఏరియాలో పరిష్కారం కానీ ముంతా తుఫాన్ సమస్యలు,ఇళ్లచుట్టూ ఉన్న నీళ్ళు తోడించాలి,బ్లీచింగ్ చేయాలి,పునరావస కేంద్రాల్లో పేర్లు నమోదైన అర్హులు అందరికీ నష్టపరిహారం అందించాలి...సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ పిలుపు గ్రీవెన్స్ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ముంథా తుఫాన్ వల్ల పట్టణంలో పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ (పాత జగన్ కాలనీ),20వ వార్డు ఐబీపీ పెట్రోల్ బంక్ వెనక కాలిని పట్టణంలో ఇతర ప్రాంతాల్లో సమస్యలు ఏదుర్కొంటున్న ప్రజలతో కలిసి మున్సిపల్ ఆఫీస్ వద్ద గ్రీవెన్స్ సందర్భంగా నిరసన తెలియజేసి కమిషనర్ కే.సాంబశివరావు కి సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో ముంతా తుఫాన్ వల్ల పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ (పాత జగన్ కాలనీ),20వార్డు ఐబీపీ పెట్రోల్ బంక్ వెనుక కాలనీలో ఇళ్ల మధ్య వర్షం నీళ్ళు నేటికీ ఉన్నాయి, డ్రైనేజీలు,రోడ్లు లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు నీళ్ల మధ్య నడవడానికి ఇంటిలో నుంచి బయటికి రావాలాన్నప్పటికీ పాములు వల్ల భయపడుతున్నారు,వీధి దీపాలు అనేకం పాడు పోయినప్పటికీ వీధిలైట్లు వెయ్యలేదు వెంటనే నీళ్లు తోడించాలి,పారిశుధ్య పనులు చేయటం లేదు,బ్లీచింగ్ చేయటం లేదు పట్టణంలో పలువురు దోమలు,వాసన వల్ల అనారోగ్యాలు పాలవుతున్నారు,20వ వార్డు పరిధిలో ట్రిబుల్ ఎస్ స్కూల్ పునరావసకేంద్రంలో పేర్లు నమోదు అయినప్పటికీ అక్కడ స్థానికంగా ఉన్న నాయకులు ఒత్తిడితో రాజకీయ కారణాలతో నష్టపరిహారం ఇవ్వకుండా పేదల పేర్లు తొలగించారు వారిలో వితంతువులు, వికలాంగులు ఏ ఆధారం లేనటువంటి కుటుంబాలు వాళ్ళు కూడా ఉన్నారు కావున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు,అధికారులు నమోదు చేయాల్సినా పేర్లు సంబంధిత డాక్యుమెంట్లను,20వార్డు స్థానిక నాయకులు అని చెప్పుకొని తమ ఇళ్లవద్దకి తెచ్చి ఇవ్వాలని,డాక్యుమెంట్స్ తీసుకొని నష్టపరిహారం ఇవ్వకపోవడం అంటే సంబంధిత పునరావాసకేంద్రం అధికారులుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



చేశారు. ముంతా తుఫాన్ పోయిన పేదప్రజలు నివాసం ఉన్న ఏరియాలో నివాసానికి అనుకూలమైన సదుపాయాలు కల్పించకపోవటం వల్ల ప్రజలు తీవ్రఇబ్బందులు నేటికి పడుతున్నారని వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు,
ఈ కార్యక్రమంలో బాధితులు,పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ,సిపిఎం నేతలు,వి.ధనమ్మ,కే.నాంచారమ్మ, ఎండి.ఫర్జానా,కె.సింధుదేవి,డి.అగస్టీన్, కే.ఆశీర్వాదం,బి.రాము తదితరులు పాల్గొన్నారు

# ఏ పి డ్యూ జే ఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా కూరేటి శ్రీనివాసరావు

రేపల్లె ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమైక్య. బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా చెరుకుపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కూరేటి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఆదివారం గుంటూరు పెంక్షనర్స్ భవన్ లో ఏ పీ డ్యూ జే ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా కూరేటి శ్రీనివాసరావుని ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు అధ్యక్షుడుగా కొనసాగిన భట్టిప్రోలుకు చెందిన యర్రంశెట్టి వేణుగోపాలరావుని రాష్ట్ర కార్యవర్గంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తన శాయశక్తులా కృషి చేస్తానని, నాపై ఉంచి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ యూనియన్ బలోపేతం చేసేందుకు సహా జర్నలిస్ట్ లందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానన్నారు. అలాగే తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు రామకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.



# రాష్ట్రంలో లక్ష కోట్ల పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్..!

సోమవారం సుమారు మూడున్నర గంటల పాటు సాగిన ఈ సమావేశంలో దాదాపు 70 అజెండా అంశాలపై కూలంకషంగా చర్చించారు. పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా, వివిధ సంస్థలకు భూముల కేటాయింపుపై సీఆర్‌డీఏ తీసుకున్న నిర్ణయాలను కూడా మంత్రివర్గం సమర్థించింది. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు భూ కేటాయింపుల్లో ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని నిర్ణయించింది. రెవెన్యూ శాఖలో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు పచ్చజెండా ఊపింది.సమావేశం అనంతరం మంత్రులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు, ఇటీవల సంభవించిన మొంథా తుపాను సమయంలో యంత్రాంగం అద్భుతంగా పనిచేసిందని కొనియాడారు. మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు అండగా నిలవడం వల్లే నష్టాన్ని తగ్గించగలిగామని తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్టీజీఎస్) ద్వారా నిరంతరం పర్యవేక్షించడం సత్ఫలితాలనిచ్చిందని అన్నారు. సమన్వయంతో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని, ఆ స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.ఈ సందర్భంగా పేదలందరికీ ఇళ్లు అందించే బాధ్యతను మంత్రులు, ఎమ్మెల్యేలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నివాస స్థలం లేని వారి జాబితాలను సిద్ధం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.

# జోగి రమేశ్‌కు బిగుస్తున్న ఉచ్చు

.వివరాల్లోకి వెళితే, ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో వెలుగు చూసిన నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోసం ఆయన ప్రయత్నిస్తున్నప్పటికీ, కోర్టు రిమాండ్ గడువును పొడిగిస్తుండటంతో ఆయనకు నిరాశే ఎదురవుతోంది. ఈ ఇబ్బందులు చాలవన్నట్లు, ఇప్పుడు భూముల వ్యవహారాలు కూడా ఆయన్ను చుట్టుముడుతున్నాయి. అగ్రిగోల్డ్ ఆస్తుల అమ్మకాల్లో అక్రమాలు జరిగాయని, దీనిలో జోగి రమేశ్ పాత్ర ఉందని సీఐడీ అధికారులు భావిస్తున్నారు. దీంతో పాటు, పెడనలో జరిగిన భూముల కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించి కూడా ఆయనపై సీఐడీకి ఫిర్యాదులు అందినట్లు వార్తలు వస్తున్నాయి.ఈ రెండు వ్యవహారాలపై కూడా కొత్తగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసేందుకు సీఐడీ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు నకిలీ మద్యం కేసు, మరోవైపు భూముల అవకతవకల ఆరోపణలతో జోగి రమేశ్‌కు కష్టాలు రెట్టింపయ్యాయి.అయితే, ఈ కేసులన్నీ రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. తమ నేతలను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తోందని వారు మండిపడుతున్నారు.



# ఆ నగదు అందకపోతే నిరాశవద్దు:

-మహిళా జట్టుకు సునీల్ గవాస్కర్ కీలక సందేశం
-సిగ్గులేని వారు తమ ప్రమోషన్ కోసం మీ విజయాన్ని ఉపయోగించుకుంటారన్న గవాస్కర్
-ఉచిత ప్రచారం కోసం అనేక బ్రాండ్లు, వ్యక్తులు తప్పుడు ప్రకటనలు చేస్తారన్న గవాస్కర్
-1983లో పురుషుల జట్టు కప్ సాధించినప్పుడు ఇలాంటి అనుభవం ఎదురైందని వెల్లడి

ప్రపంచ కప్ గెలిచిన సందర్భంగా ప్రకటించిన నగదు బహుమతులు అందకపోతే నిరాశ చెందవద్దని భారత మహిళా జట్టు సభ్యులకు మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సందేశం పంపాడు. తమ ప్రమోషన్ కోసం మీ విజయాన్ని వాడుకునే సిగ్గులేని వారి గురించి బాధపడవద్దని సూచించాడు.
ఉచిత ప్రచారం పొందడం కోసం అనేక బ్రాండ్లు, కొందరు వ్యక్తులు తప్పుడు ప్రకటనలు చేస్తారని ఆయన తెలిపాడు. 1983లో పురుషుల జట్టు ప్రపంచ కప్ గెలిచినప్పుడు తమకు ఇలాంటి అనుభవమే ఎదురైందని గుర్తు చేసుకున్నాడు.
దక్షిణాఫ్రికాను ఓడించి విశ్వవిజేతగా నిలిచిన మహిళా జట్టుకు ఐసీసీ నుంచి దాదాపు రూ.40 కోట్ల ప్రైజ్ మనీ అందనుంది. బీసీసీఐ రూ.51 కోట్ల నగదు బహుమతిని ప్రకటించగా, ఆయా రాష్ట్రాలు కూడా నజరానాలు ప్రకటించాయి. జట్టులోని స్టార్ క్రికెటర్లతో కొన్ని బ్రాండ్లు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ నేపథ్యంలో హామీ ఇచ్చినట్లుగా నగదు అందకపోతే నిరుత్సాహానికి గురికావొద్దని గవాస్కర్ సూచించాడు.
"ప్రపంచ కప్ సాధించిన భారత జట్టు అమ్మాయిలకు ఒక హెచ్చరిక. వాగ్దానం చేసిన వాటిలో కొన్ని మీకు అందకపోతే దయచేసి నిరాశపడకండి. భారత్‌లో కొంతమంది ప్రకటనదారులు, బ్రాండ్లు, వ్యక్తులు ఉచితంగా ప్రచారం పొందడానికి మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. జట్టును అభినందిస్తూ పూర్తి పేజీ ప్రకటనలు కూడా ఇస్తారు. హోర్డింగ్‌లు పెడతారు. జట్టు, ఆటగాళ్ల వ్యక్తిగత స్పాన్సర్లు కాకుండా మిగిలినవారు తమ బ్రాండ్లను లేదా తమ గురించి ప్రచారం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు తప్ప భారత క్రికెట్‌కు కీర్తిని తెచ్చే వారికి ఏమీ ఇవ్వరు" అని ఆయన పేర్కొన్నాడు.
1983లో ప్రపంచ కప్ గెలిచిన జట్టుకు



కూడా చాలా వాగ్దానాలు చేశారని, అప్పట్లో మీడియా కవరేజీ కూడా అంతగా లేదని గుర్తు చేసుకున్నాడు. దాదాపు అవన్నీ ఎప్పుడూ కార్యరూపం దాల్చలేదని తెలిపాడు. ఈ విషయంలో మీడియాను కూడా నిందించలేమని, ఎందుకంటే సిగ్గులేని వ్యక్తులు ఈ అంశాన్ని వినియోగించుకుంటున్నారని గ్రహించకుండా గొప్ప ప్రకటనలంటూ ప్రచారం చేశారని అన్నాడు

# మెగాస్టార్ తో మిల్కీ బ్యూటీ ఐటెం సాంగ్

-చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో 'మన శంకర వరప్రసాద్ గారు'
-సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్న చిత్రయూనిట్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంపై ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవి కామెడీ టైమింగ్, అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ కలవడంతో ఈ సినిమా ప్రేక్షకులకు నవ్వుల విందు పంచడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్ ఉండనుందని, అందులో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా మెగాస్టార్‌తో కలిసి స్టెప్పులేయనున్నారని తెలుస్తోంది.
ఇటీవల కాలంలో తమన్నా స్పెషల్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ఆమె నటించిన 'కావాలయ్య', 'డా డా డాస్' వంటి పాటలు షేక్ చేశాయి. ఇప్పుడు అదే జోరుతో చిరంజీవి సినిమాలో కూడా మాస్ ఆడియన్స్‌కు అదిరిపోయే కిక్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ పాట కోసం చిత్ర యూనిట్ భారీ సెట్‌ను నిర్మించి, గ్రాండ్‌గా చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తోందట.
పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో, మాస్ ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు, కమర్షియల్ హంగుల కోసం దర్శకుడు అనిల్ రావిపూడి ఈ పాటను ప్రత్యేకంగా డిజైన్ చేస్తున్నారని అంటున్నారు. చిరంజీవి ఎనర్జీకి, తమన్నా గ్లామర్‌కు తోడు సంగీత దర్శకుడు థమన్ అందించే మ్యూజిక్ కూడా తోడైతే థియేటర్లలో పండగ వాతావరణం ఖాయమని టాక్ వినిపిస్తోంది.
అయితే, ఈ వార్తలపై చిత్ర బృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఒకవేళ ఇదే నిజమైతే, వెండితెరపై చిరంజీవి, తమన్నా డ్యాన్స్ చూడటం అభిమానులకు కనుల పండుగే అవుతుంది.








# సూపర్ స్టార్ కృష్ణ మనవడు అరంగేట్రానికి అంతా సిద్ధం!!

చిత్రం పేరు "శ్రీనివాస మంగాపురం"? అశ్విని దత్ - జెమిని కిరణ్ సంయుక్త నిర్మాణంలో... త్వరలో!!



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 10 : సూపర్ స్టార్ మహేష్ బాబు అన్న కొడుకు ఘట్టమనేని జయకృష్ణను హీరోగా పరిచయం చేస్తూ అజయ్ భూపతి దర్శకత్వంలో ఓ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించేందుకు ప్రముఖ నిర్మాతలు చలసాని అశ్విని దత్ – జెమిని కిరణ్ సన్నాహాలు చేస్తున్నారు. పద్మాలయ సంస్థ కూడా చిత్ర నిర్మాణంలో పాలు పంచుకునే అవకాశం ఉంది. ఈ చిత్రానికి "శ్రీనివాస మంగాపురం" అనే టైటిల్ పరిశీలనలో ఉంది. కృష్ణ పెద్ద కుమారుడు రమేష్ బాబు తనయుడైన జయకృష్ణ నటనకు సంబంధించిన అన్ని విభాగాల్లో సుశిక్షితుడై ఉన్నాడు. ఇతడ్ని హీరోగా పరిచయం చేసేందుకు పలువురు దర్శకులు పోటీ పడినప్పటికీ... ఈ గోల్డెన్ ఛాన్స్ అజయ్ భూపతి దక్కించుకున్నాడు. మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్ లను హీరోలుగా ఇంట్రడ్యూస్ చేసిన అశ్విని దత్ మరో వారసుడ్ని టాలీవుడ్ కి ఇవ్వనున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్ కి సంబంధించిన అధికారిక సమాచారం త్వరలో వెలువడనుంది. "ఆర్.ఎక్స్ 100"తో సంచలనం సృష్టించిన అజయ్ భూపతి... రెండో చిత్రం "సముద్రం"తో సెకండ్ సినిమా సింర్రోమ్ కి లోనైనా... "మంగళవారం"తో మళ్లీ ఫామ్ లోకి వచ్చాడు. ఇకపోతే రమేష్ బాబు కుమార్తె భారతి సైతం తెరంగేట్రం చేస్తోంది. ప్రముఖ దర్శకుడు తేజ తన తనయుడ్ని హీరోగా పరిచయం చేస్తూ సొంత నిర్మాణంలో దర్శకత్వం వహిస్తున్న చిత్రంతో భారతి పరిచయం కానుంది!!

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com